క్లుప్తంగా

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జగనాథ్‌రెడ్డి

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని మిర్జా పూర్(బి) ప్రాథమిక పాఠశాలలో పని చేసి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను హద్నూర్ పీఏసీఎస్ చైర్మన్ జగనాథ్‌రెడ్డి, హెచ్‌ఎం పాండ య్యలు సన్మానించారు. అలాగే, విజయలక్ష్మి, ప్రణీత ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర పాఠశాలలకు బదిలీ అయ్యారు. వారిని కూడా శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

రక్షణ జాకెట్ల పంపిణీ



రక్షణ జాకెట్లు పంపిణీ చేసిన అధికారులు

నారాయణఖేడ్: ఖేడ్ మున్సిపల్ కార్యాలయం లో ఆదివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు మున్సి పల్ కమిషనర్ జగ్జీవన్, చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ రక్షణ జాకెట్లు, బ్లౌజులు, దుస్తులు పంపిణీ చేశారు. పారిశుద్ధ్య పనులు చేసేటపుడు తీసు కోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ జాకెట్లు, గౌజులు ధరించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కౌన్సిలర్లు మజీద్, హనుమాం డ్లు, శానిటరీ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

జహీరాబాద్ టౌన్: తెలంగాణ ఎంప్లాయిస్ అ సోసియేషన్ ఆఫ్ మాల సంఘం (టీఈఏఎం) నియోజకవర్గం నూతన కార్యవర్గాన్ని ఆది వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్య క్షుడు బక్కన్న అధ్యక్షతన అంబేడ్కర్ భవనం లో సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడిగా బాలయ్య(గుంజెట్టి), ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, ఉపాధ్యక్షుడిగా సంగమేష్, అమృత్, కోశాధికారిగా కృష్ణ, సహాయ కార్యదర్శులుగా గోవర్ధన్, తుకారాం, నీలకంఠం, శ్రీశైలం, కార్యదర్శులుగా నాగరాజ్, శివశేఖర్, సల హాదారులుగా రాంచందర్ భీంవంశీ, రాం తీర్థం నర్సింలు, న్యాయ సలహాదారులుగా న్యాయవాది గోపాల్‌లు ఎన్నికయ్యారు.


మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న కమిషనర్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీవాసులకు ఆదివారం మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్ష ణలో భాగంగా మొక్కలు పంపిణీ చేశామని తెలిపారు. ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఒక మొక్కను నాటాలని సూచించారు. కార్యక్రమం లో తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్య క్షుడు ఈశ్వర్‌గారి రమణ పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు



గుంతను పూడ్చిన దృశ్యం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని అల్లాదుర్గం–మెటల్‌కుంట ఆర్‌అండ్‌బీ రోడ్డు గుంతలమయంగా మారి ప్రమాదకరంగా తయారయింది. దీంతో డీసీసీ ప్రధాన కార్య దర్శి భాస్కర్‌రెడ్డి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. తాట్‌పల్లి నుంచి గంగ్వార్ వరకు చాలా చోట్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అధ్వా నంగా తయారైంది. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఫలితం గా వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడం తో భాస్కర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని, గుం తల్లో కాంక్రీట్ వేయించి తాత్కాలిక మరమ్మ తులు చేయించారు. దీంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగం పేట గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి–నారాయణ దంపతుల కుమా రుడు సాయి నిఖిల్ వారం క్రితం అనారోగ్యం తో మృతి చెందాడు. ఈ మేరకు ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెం ట డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, బీఆ ర్‌ఎస్ మండలాధ్యక్షుడు గౌరీ శంకర్‌గుప్తా, నాయకులు సంతోష్ కుమార్, గ్రామాధ్యక్షుడు దుర్గేశ్ తదితరులు ఉన్నారు.

అవినీతికి కేరాఫ్‌గా కార్యదర్శులు?

- ఫైకం ఇస్తేనే పత్రాలు
- సర్పంచ్‌లు లేకపోవడంతో గ్రామాల్లో కార్యదర్శుల హవా

కొండాపూర్(సంగారెడ్డి): కొండాపూర్ మండలం మారేపల్లిలో ఓ వ్యక్తి తన కూతురికి పెళ్లి చేశాడు. కల్యాణలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకు నేందుకు వివాహ సర్టిఫికేట్‌ను ఇవ్వాల్సిం దిగా కార్యదర్శిని అడగ్గా, వెయ్యి రూపా యలు తీసుకొని సర్టిఫికేట్ ఇచ్చారు. కొం డాపూర్‌లో ఓ మహిళా తన భర్త చనిపోవ డంతో మరణ ధ్రువీకరణ పత్రం ఇస్తే పిం ఛన్‌కు దరఖాస్తు చేసుకోవాలని కార్యదర్శిని సంప్రదిస్తే రూ. 3 వేలు తీసు కొని డెత్ సర్టిఫికేట్ ఇచ్చాడు.. ఇలా మచ్చుకు కొన్ని మాత్రమే ఇలాంటి సం ఘటనలో జిల్లాలో ఎన్నో జరుగుతు న్నాయి. పంచాయతీ అధికారులు అవినీ తికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు. గ్రామాల్లో అందిన కాడికి దోచు కుంటూ ప్రజలను ఇబ్బంది లకు గురి చేస్తున్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలన వారికి వరంలా మారింది. ప్రభుత్వం నియమించిన ప్రత్యేకాధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడ కపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఆడిందే ఆట, పాడిందే పాటగా తయారయ్యింది. గ్రామాల్లో అవసరమయ్యే ప్రతి పనికి ఒక రేటును నిర్ణయించి మరీ దండుకుంటున్నారు.

ఫైకం చెల్లించాల్సిందే..



పంచాయతీ కార్యదర్శులు గ్రామాభివృద్ధికి సహక రించడంతో పాటు ప్రజలకు అవసరమయ్యే ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాల్సి ఉంటుంది. ప్రజ లకు ప్రభుత్వ పథకాలు, పింఛన్, ఇంటి పర్మిషన్లు, ప్రైవేట్ బ్యాంకుల్లో రుణాలు తీసుకోవాలంటే రిజి స్ట్రేషన్‌కు పంచాయతీ నుంచి ఇచ్చే పలు ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. గ్రామాల్లో నిరక్షరాస్యులే ఎక్కువగా ఉండటంతో వారి బలహీనతను ఆసరాగా చేసుకొని కార్యదర్శులు వసూళ్లకు పాల్పడుతున్నారు. మేజర్ గ్రామ పం చాయతీలో ఇంటి పర్మిషన్ తీసుకోవాలంటే రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు తీసుకుంటు న్నారని ఆరోపణలు వస్తున్నాయి. చిన్న పంచాయ తీల్లోనూ ఇదే తంతు కొనసాగుతుంది. కళ్యాణ లక్ష్మికి అవసరమయ్యే జనన ధ్రువీకరణ పత్రాలకే కాకుండా చివరకు మరణ ధ్రువీకరణ పత్రానికి కూడా పైసలు తీసుకుంటూ సభ్య సమాజం తల దించుకునేలా కార్యదర్శులు ప్రవర్తిస్తున్నారు. ఇదే కాకుండా చాలా గ్రామాల్లో పంచాయతీ కార్యద ర్శులు బిల్లులు లేకుండా ఇంటి పన్నులు వసూళ్ళు చేస్తూ వాటిని కాజేస్తున్న సంఘటనలు సైతం ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు పెద్ద దిక్కుగా మారి గ్రామీణ పరిపాలన వ్యవస్థను గాడిలో పెట్ట డానికి తన అనుభవాన్ని ఉపయోగించి పరిపాలన చేయాల్సిన కార్యదర్శులే కాసులకు కక్కుర్తి పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సదాశివపేట(సంగారెడ్డి): రక్తదానంతో మరొకరి ప్రాణాలు కాపాడవచ్చని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగినప్పు డు క్షతగాత్రులకు రక్తం దొరకక ఇబ్బందులు పడుతుంటారని అన్నారు. ఆదివారం ఒదేల ప్రభు గుప్తా గురుస్వామి జ్ఞాపకార్థం ఆయన తనయుడు ఒదేల విలాస్‌గుప్తా రక్తదాన శిబిరం, నూతన వ స్త్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మె ల్యే ప్రభాకర్ పాల్గొని రక్తదాన శిబిరం ప్రారంభిం చి, మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఆరోగ్యవంతులైన యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్నారని అన్నారు. రక్తదానం చేసిన వారిని నిర్వాహకులు అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్‌పాటిల్, వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు ఇంద్రమోహన్‌గౌడ్, సాతాని శ్రీశైలం, కోఆప్షన్ మెంబర్ అంజయ్య, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు గొనేశంకర్ పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలకు తక్షణ పరిష్కారం



హైమాస్ట్ లైట్లను బిగిస్తున్న సిబ్బంది

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణ శివా రులోని మహాత్మా జ్యోతి బాపూలే బాలుర బీసీ గురుకులాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి శని వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టి తెచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఆదివారం గురుకులం గ్రౌండ్‌లో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు. డైనింగ్ హాల్‌లో అత్యవసరంగా 4 ఫ్యాన్లు, 8 ట్యూబ్ లైట్లను బిగించారు. చెడిపో యిన 80 ఫ్యాన్లు , ట్యూబ్ లైట్లను అతి త్వరలో మరమ్మతులు చేయించి ఫిటింగ్ చేయించేలా మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్‌ను ఆదేశిం చారు. విద్యార్థులు వాడుకునేందుకు 2వేల లీటర్ల సామర్థ్యం గల రెండు సింటెక్స్ ట్యాంకులను ఏర్పాటు చేయించారు. చెడిపోయి వృథాగా ఉన్న ఆర్వో వాటర్ ప్లాంటును మరమ్మతులు చేయించి దసరా సెలవులు పూర్తయ్యే లోపు అందుబాటులో తీసుకు వచ్చేలా ఏర్పాటు చేయడం జరుగుతుం దని ఎమ్మెల్యే వివరించారు. సమస్యలను స్వయం గా పరిశీలించి, తక్షణమే పరిష్కరించడంపై విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహన్, కౌన్సిలర్లు పర్యవేక్షించి, పనులను పూర్తి చేయించారు.

కరపత్రాల పంపిణీ



కేశవరావుకు కరపత్రం అందజేస్తున్న రాంరెడ్డి

మునిపల్లి(అందోల్): దత్తగిరి మహరాజ్ ఆశ్రమ ట్రస్టు ఆధ్వర్యంలో వచ్చే నెల 3వ తేదీ నుంచి 12 వరకు శ్రీశైలంలో నిర్వహించే శ్రీ శతచండీ యాగానికి సంబంధించిన కరపత్రాలను మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ ఎంపీ కేశవరావుకు అం దజేశారు. ఆదివారం మండలంలోని కంకోల్, తాటిపల్లి గ్రామాలతో పాటు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మకు అందజేశారు. దేవీ శరన్నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శ్రీ శత చండీ యాగం నిర్వహిస్తున్నట్లు రాంరెడ్డి తెలి పారు. మాతృశ్రీ అనసూయమాత, శ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహరాజ్, డాక్టర్ మహంత్ సిద్ధేశ్వరానందగిరి మహరాజ్, అనందగిరి మాత నవరాత్రుల్లో అనుష్టానం(జ పహోమం) చేయడం జరుగుతుందన్నారు.

ముగిసిన ఎస్‌జీఎఫ్ జిల్లా క్రీడోత్సవాలు



విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు : క్రీడల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గూడెం మహి పాల్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రంగా గత వారం రోజులుగా నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి క్రీడోత్సవాలు శనివారం రాత్రి ముగిశాయి. అనంతరం పట్టణంలోని క్యాం పు కార్యాలయంలో విజేతలకు ఎమ్మెల్యే బహుమ తులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాస్థాయి క్రీడోత్సవాలకు పటాన్ చెరు వేదిక కావడం సంతోషకరమన్నారు. క్రీడల అభివృద్ధికి అండగా ఉంటానని తెలిపారు. ఎస్‌జీ ఎఫ్ జిల్లా కార్యదర్శి అమూల్యమ్మ మాట్లాడుతూ.. కోకో, వాలీబాల్, కబడ్డీ అండర్ –17, అండర్ –14 విభాగాల్లో క్రీడలు నిర్వహించామని తెలిపారు. జిల్లాస్థాయిలో విజయం సాధించిన జట్లను రాష్ట్ర స్థాయికి పంపనున్నట్లు వివరించారు. కార్యక్రమం లో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

పటాన్‌చెరు టౌన్: ఆపద సమయంలో నిరుపేద లకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోం దని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామానికి చెం దిన శివయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవడంతో రూ.3 లక్షల ఎల్‌ఓసీని శివయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందచేశారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని నాలాలు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి నిర్మించిన అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని సీపీఐ డివిజన్ కార్యదర్శి నర్సింలు ఆరోపించారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పెద్ద పెద్ద కాల్వలను కొందరు అక్ర మార్కులు కబ్జా చేసిన నిర్మాణాలు చేపట్టారని మండిపడ్డారు. నాలాలను కబ్జా చేయడం వల్ల మురికి, వరద నీరు ఇళ్ల మధ్యలోకి వస్తుంద న్నారు. యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలను చేప డుతున్న మున్సిపల్, ఇరిగేషన్ శాఖ అధికా రులు పట్టించుకోవడం విమర్శించారు. పట్ట ణంలోని నాలాలపై చేపట్టిన నిర్మాణాలను గుర్తించి, తొలగించాలన్నారు.

మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్

జహీరాబాద్: మొగుడంపల్లి మండలంలోని మన్నాపూర్, తొట్టి తండా నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న జేసీబీ, టిప్పర్‌ను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. అర్ధరాత్రి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ప్రజలు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే గిర్దవార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘటనా స్థలా నికి చేరుకుని వాహనాలను సీజ్ చేశారు. అక్ర మంగా మట్టిని తరలిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.



వాహనాలను సీజ్ చేసిన అధికారులు

తిరుపతికి సైకిల్ యాత్ర



సైకిల్ యాత్ర చేపట్టిన ఎమ్మెల్యే, నాయకులు

సంగారెడ్డి జోన్: ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేం దుకు మహారాష్ట్ర కాంగ్రెస్ సంధ్య ఎమ్మెల్యే మొంతు సోలంకి సైకిల్‌పై బయలుదేరారు. ఆదివారం సం గారెడ్డి పట్టణానికి సైకిల్ యాత్ర చేరుకుంది. జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పూలమాలలు, శాలువాతో ఆయనను సన్మానించారు. ఏడు రోజు ల్లో 1500కిలోమీటర్లు యాత్ర పూర్తి అయినట్లు, మరోవారం రోజుల్లో తిరుమలకు చేరుకొని, స్వామి వారిని దర్శించుకోనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరా రు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్‌గౌడ్, నాయకులు శ్రీధర్, ధనుంజయరెడ్డి, పృథ్వీ సాగర్‌రెడ్డి, విదర్షన్ రెడ్డి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



విశాల్ తల్లిదండ్రులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే

జహీరాబాద్ టౌన్: మండలంలోని శేఖాపూర్ తండాకు చెందిన యువరైతు విశాల్ కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. దీంతో ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆదివారం వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. విశాల్ కుటుంబానికి అండగా ఉం టానని చెప్పారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మం డల అధ్యక్షుడు తట్టు నారాయణ, చిన్నారెడ్డి, హీరు రాథోడ్, మోహన్‌నాయక్ తదితరులు ఉన్నారు. అలాగే, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాజేందర్ ప్రసాద్ మృతి చెందగా అల్లీపూర్‌లోని ఆయన ఇంటికి వెళ్లి పుష్పాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

రాయికోడ్(అందోల్): జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలం లోని చిమ్నాపూర్ కూడలిలో ఆది వారం పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. జహీరాబాద్ రూరల్ సీఐ హన్మంతు, స్థానిక ఎస్‌ఐ నారా యణ సిబ్బందితో కలిసి రోడ్డుపై వెళ్తున్న వాహనాలను తనిఖీ చేశారు. మాదక ద్రవ్యాల గుర్తిం పునకు డాగ్ స్క్వాడ్ వినియోగిం చారు. కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన వాహనాలు చిమ్నాపూర్ మీదుగా వెళ్తుంటాయి. ఈ నేపథ్యంలో గంజాయి అక్రమ రవాణాను నిరోధించడానికి గత కొన్ని రోజులుగా వాహనాల తనిఖీలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రాజు, గౌస్, యూనుస్ తదితరులున్నారు.

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

పటాన్‌చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న సీఐ ప్రవీణ్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: ప్రతి ఒక్కరు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పటాన్‌చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని మిక్ భవన్ లో అమేథ హాస్పిటల్స్ సౌజన్యంతో మంజీరా విజ్ఞాన్ కేంద్రం (ఎంవికె) సీఐటీయూ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వంద మందికి వైద్య పరీ క్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ... పట్టణ ప్రాంతాల్లో కొంత మేరకు వైద్యం అందుబా టులో ఉన్నప్పటికీ, రూరల్ ఏరియాలో అవగాహన లేమితో ప్రజలు ఫ్రీ డయాబెటిక్ వంటి రోగాల బారిన పడుతూ లక్షల రూపాయలు ఖర్చు చేసు కుంటున్నారని అన్నారు. ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేయటంతో వారిలో అవగాహన పెరుగు తుందన్నారు. అమేథ హాస్పిటల్స్ డైరెక్టర్ రాజేంద్ర మాట్లాడుతూ... పట్టణంలో హాస్పిటల్ పెట్టిన రోజు నుంచి కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజ లకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తు న్నట్లు చెప్పారు. ఇక ముందు కూడా గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. సీఐ టీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎంవీకే ఫౌండర్ రాజయ్య మాట్లాడుతూ... ప్రైవేటు హాస్పిటల్ వైద్యం అంటేనే ఖరీదైనదిగా భావిస్తున్న ఈ రోజుల్లో అన్ని సదుపాయాలతో 24 గంటలు వైద్య సేవలు అందిస్తూ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న అమేథ హాస్పిటల్స్ యజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ ధనంజ య్, రాజశేఖర్, చిరంజీవి, సీఐటీయూ నాయకులు వాజిద్ అలీ, పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను ఆదుకునేది కమ్యూనిస్టులే



జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

సంగారెడ్డి ఎడ్యుకేషన్: ప్రజా సమస్యలపై నిరం తరం పోరాటం చేసేదే సీపీఎం పార్టీ నాయకు లేనని ఆ పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి అన్నారు. ఆదివారం మహాసభల సం దర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక న్యూ బస్టాం డ్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తం గా ప్రజలకు ఏ కష్టమొచ్చినా మ్యూనిస్టులు ముం దు వరుసలో ఉంటారని, అధికారం ఉన్న లేకపో యినా ప్రజలను అంటిపెట్టుకొని ఉండేది కేవలం కమ్యూనిస్టులేనని అన్నారు. కరోనాకాలంలో అనేక దేశాల్లో కమ్యూనిస్టు ప్రజలకు సేవలు అందిం చారని ఆయన గుర్తు చేశారు. చైనా ఇతర దేశాలకు మందులు పంపిణీ చేస్తే, క్యూబా డాక్టర్లను పంపిం చిందన్నారు. చైనా, క్యూబా వియత్నాం, ఉత్తర కొరియా, లావోస్ లాంటి దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు అధికారంలో ఉన్నాయని అక్కడ ప్రజలు ఆనందంగా ఉంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో మరిన్ని పోరాటాలకు వామపక్షాలు సిద్ధమవుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు హనుమంతు, లక్కన్, దుర్గయ్య, మధు, రాజు మల్లేశం, శివ, రాజేష్ నాగరాజు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీరు తాగి గేదె మృతి



మృతి చెందిన గేదె

కొండాపూర్(సంగారెడ్డి): కలుషిత నీరు తాగి గేదె మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని చెర్ల గోపులారంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. కొండాపూర్ మండల పరిధిలోని చెర్ల గోపులారం గ్రామానికి చెందిన గొల్ల వెంకటేశం తన గేదెను మేపేందుకు తీసుకెళ్లి సాయంత్రం తిరిగి ఇం టికి వస్తున్న సమయంలో గ్రామ శివారులో ఉన్న చెరువులోని కలుషిత నీరు తాగింది. దీంతో ఆది వారం ఉదయం లేచే సరికి కట్టేసిన చోటే గేదె మృతి చెందింది. మల్లెపల్లిలోని పరిశ్రమల వ్యర్థ రసాయ నాలు చెరువులోకి విడుదల చేయడంతో ఆ నీరు తాగి గేదె మృతి చెందిందని రైతు వాపోయాడు.

డబ్బవాగు బ్రిడ్జిని పూర్తి చేయండి

మునిపల్లి(అందోల్): దూరభారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం లింకు రోడ్లను అభివృద్ధి చేస్తోంది. వాగులు, వంకలు ఉన్న చోట బ్రిడ్జిలను నిర్మిస్తోంది. మండలంలోని పిల్లోడి, బోడపల్లి గ్రామాల ప్రజలు తాటిపల్లి డబ్బవాగును దాటడానికి తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. దీంతో అధికారులు గతంలో బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పనులు మధ్యలోనే నిలిపేయడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ బ్రిడ్జి పనులు పూర్త యితే సుమారు 15 గ్రామాలకు రాకపోకలు సాగ డమే కాకుండా దూరభారం తగ్గుతుంది. బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని అధికారులు చెప్పడమే కాని, పనులు ప్రారంభించడం లేదని ప్రజలు, ప్రయాణీకులు మండిపడుతున్నారు. సం బంధిత అధికారులు స్పందించి డబ్బవాగు బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరుతున్నారు.



ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణం

విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతులు అందుకున్న విజేతలు

జహీరాబాద్: మెహిందీ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఆదివారం దత్తగిరి కాలనీలో ఉచిత లతాబ్యూటీ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో మెహిందీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమ బహు మతి గెలుపొందిన సద్దాంకు రూ.10వేలు, రెండో బహుమతిని పొందిన ఫాతిమాకు రూ.5వేలు, మిగతా వారికి ప్రోత్సాహక బహుమతులను జడ్జిలుగా వ్యవహరించిన వై.విజయలక్ష్మి, జీవ, రషీద్ అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకు రాలు లతరవికుమార్, హబ్ సభ్యులు నిఖిత, ప్రతిష్ఠ, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.